మతసామరస్యానికి ప్రతీక రంజాన్

ఇఫ్తార్‌లో పాల్గొన్న కార్పొరేటర్ బన్నాల

ఉప్పల్, మార్చి 30: చిల్కానగర్ డివిజన్లోని పలు మసీదుల్లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో కార్పొరేటర్, బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ హాజరైనారు. చిల్కానగర్ డివిజన్లోని పెద్ద మసీదులో, బీరప్ప గడ్డ, కళ్యాణ్పురి ఇందిరానగర్ కాలనీ వద్ద ఉన్న దర్గాలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఎదుల కొండల్ రెడ్డి, కోకొండ జగన్, ఫోటో బాలు,శ్యామ్, మసీద్ కమిటీ సభ్యులు గౌస్, ఫరూక్, మగ్గం, బాబా,అసద్, ఓబేద్, మక్బూల్, అక్రమ్,ఇర్షాద్,ముస్లింలు పాల్గొన్నారు.

హైకోర్టు బార్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి గా అనిరుధ్

రామంతపూర్, మార్చి 30 : రాష్ట్ర హైకోర్టు బార్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శిగా రామంతాపూర్‌కు చెందిన ప్రముఖ న్యాయవాది నెల్లికొండ అనిరుధ్ ఎన్నికయ్యారు. బ్యాలెట్ పద్ధతిలో జరిగిన ఎన్నికల్లో తన సమీప అభ్యర్థి పసుపులేటి రాధికపై 255 ఓట్ల అధిక్యతను ఆయన సాధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైకోర్టు న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వెల్లడించారు.

పోచారం మున్సిపాలిటీ శ్రీఅయ్యప్ప ఆలయంలో పంచాంగ శ్రవణంలో పాల్గొన్న గ్రామస్తులు,నాయకులు.

కీసర: చీర్యాల్ లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలోకి ఉగాది పచ్చడిని తీసుకోస్తున్న ఆలయ చైర్మన్‌లక్ష్మీనారాయణగౌడ్

కీసరగుట్ట ఆలయంలో ఉగాది పంచాగ శ్రావణంలో పాల్గొన్న భక్తులు

నాగారం మున్సిపాలిటీ పాత పట్టణంలోని సీతారామస్వామి ఆలయంలో పంచాంగ శ్రవణంలో పాల్గొన్న మాజీ మున్సిపాలిటీ చైర్మన్ చంద్రారెడ్డి, స్థానికులు

మేడ్చల్ మున్సిపాలిటీ హనుమాన్ ఆలయంలో పంచాంగ శ్రవణం చేస్తున్న గణపతి శర్మ, సంపత్ శర్మ, వెంకటేశ్ శర్మ



జవహర్‌నగర్: బీరప్ప ఆలయంలో నిర్వహించిన ఉగాది వేడుకల్లో పాల్గొన్న మాజీ మేయర్ మేకల కావ్య

బోడుప్పల్: ఉగాది పండుగ సందర్భంగా సర్వమంగళదాయనిగా భక్తులకు దర్శనమిస్తున్న మాతా నిమిషాంబిక అమ్మవారు

ఘనంగా ఉగాది

- ఆలయాల్లో భక్తుల సందడి,ఇంటింటా పచ్చని తోరణాలు
- పలు చోట్ల పంచాంగ శ్రవణం



శామీర్‌పేట:ఉగాది పర్వదినం సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావును ఆదివారం తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు మోహన్ రెడ్డి, నాయకుడు వంగ వెంకట్‌రెడ్డితో కలిసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

మేడ్చల్ బస్టాండ్‌లో ప్రయాణికులకు పచ్చడి పంపిణీ చేస్తున్న ఆర్టీసీ ఉద్యోగులు

కీసరగుట్టలో స్వామివారిని ఊరేగింపు చేస్తున్న ఆలయ సిబ్బంది

రామంతపూర్:శ్రీనివాసపురం వేద పాఠశాలలో పంచాంగ శ్రవణం చేస్తున్న సూర్యకిరణ్ శర్మ.

కీసర: ఉగాది సందర్భంగా రాష్ట్ర మతైక అర్చక ఉద్యోగుల సంఘం తరుపున మంత్రి కొండా సురేఖకు వేదఆశీర్వచనం చేస్తున్న వేదపండితులు

పలు చోట్ల చలివేంద్రాలు ప్రారంభం



రామంతాపూర్ టీవీ స్టేషన్ వద్ద చలివేంద్రాన్ని ప్రారంభించిన ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు.

రామంతపూర్, మార్చి 30 : రామంతపూర్ టీవీ స్టేషన్ వద్ద బాటసారుల దాహార్తిని తీర్చడానికి ఆదివారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. గత కొన్ని సంవత్సరాలుగా చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు ఓ గిరాల రమేశ్, గంగిశెట్టి వెంకటేశం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ప్రతినిధి భువనగిరి శ్రీనివాస్ గుప్తా పాల్గొన్నారు.

- **జవహర్‌నగర్:**జవహర్‌నగర్ కార్పొరేషన్ వికలాంగుల కాలనీ ప్రధాన చౌరస్తాలో బూడిద శ్రీకాంత్ జ్ఞాపకార్థం డివిజన్ అధ్యక్షుడు బూడిద వెంకటేష్ ఆధ్వర్యంలో ఆదివారం మాజీ కార్పొరేటర్ నిహారికగౌడ్, మాజీ సర్పంచ్ శంకర్‌గౌడ్ సమక్షంలో ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు మహేందర్‌యాదవ్, యాదయ్య, మంజుల, మీనాక్షి, బాలమురళి, శ్రీను, వీరస్వామి, బాబు, కృష్ణ, సంతోష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.
- **శామీర్‌పేట:** ఉగాదిని పురస్కరించుకుని అలియాబాద్ చౌరస్తాలోని శ్రీరామ ఆటో యూనియన్ వద్ద ఆర్య అనుసందాన కేంద్రం ఆచార్య ప్రకాశ్, ఆచార్య నీరజన సౌజన్యంతో ఏర్పాటు చేసిన అమృత చలివేంద్రంను ఆదివారం మాజీ సర్పంచ్‌లు కుమార్‌యాదవ్, కంటం కృష్ణారెడ్డిలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు తాడెం యాదయ్య, శ్రీరాములు, జగదీశ్, నరేశ్, నఫీస్, అక్బర్ పాల్గొన్నారు.

బొడ్రాయి పండుగ నిర్వహణ సమావేశంలో ముదిరాజ్‌లకు అవమానం

ఘట్‌కేసర్‌లో సమావేశమైన ముదిరాజ్‌సంఘం నాయకులు

ఘట్‌కేసర్, మార్చి30: ఘట్‌కేసర్ పట్టణంలో నిర్వహించే బొడ్రాయి పండుగ నిర్వహణ సమావేశంలో ముదిరాజ్‌లను పిలువకుండా అవమానపరిచినట్లు ఆ సంఘం అధ్యక్షుడు బర్ల కిష్టయ్య ఆరోపించారు. ఘట్‌కేసర్ పట్టణంలో పట్టణ ముదిరాజ్ సంఘం సమావేశం శనివారం రాత్రి జరిగింది. ఈనెల 27న ఘట్‌కేసర్ మున్సిపల్ కార్యాలయం ఆవరణలో బొడ్రాయి పండుగ నిర్వహణపై అన్ని కుల సంఘాలు, గ్రామ పెద్దలతో సమావేశం నిర్వహించారని ఆ సమావేశానికి పట్టణ ముదిరాజ్ కులస్తులను ఆహ్వానించకుండా అవమాన పరిచారని ఆరోపించారు. పట్టణంలోని అన్ని కుల సంఘాలను ఆహ్వానించి ముదిరాజ్‌లను పక్కన పెట్టడంలో అంతర్యమేమిటని ప్రశ్నించారు. మళ్లీ సమావేశం నిర్వహించి ముదిరాజ్‌లను ఆహ్వానించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీశైలం సభ్యులు బర్ల రాధాకృష్ణ ముదిరాజ్, శంకర్ ముదిరాజ్, ఆంజనేయులు ముదిరాజ్, చంద్రశేఖర్ ముదిరాజ్, నరేశ్ ముదిరాజ్ పాల్గొన్నారు.

ఇంటర్ విద్యార్థిని అదృశ్యం

జవహర్‌నగర్, మార్చి 30: ఇంటర్ విద్యార్థిని అదృశ్యమైంది. ఈ ఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధి బాలాజీనగర్‌లో చోటు చేసుకుంది. ఎస్‌హెచ్‌వో సైదయ్య కథనం ప్రకారం... కార్పొరేషన్ పరిధి బాలాజీనగర్‌లో మక్కల అభిషేక్, సోదరి భార్గవితో కలిసి అమ్మమ్మగారి ఇంట్లో ఉంటున్నారు. ఈనెల 28న పరీక్షలకు సిద్ధమయ్యేందుకు పత్రాలు కొనేందుకు భార్గవి (18) దుకాణానికి వెళ్లి వస్తానని చెప్పి బయటకు వెళ్లి ఇంత వరకు తిరిగి రాలేదు. దీంతో భార్గవి ఆచూకీ కోసం వెతికినా సమాచారం లభించలేదు. సోదరుడు అభిషేక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఘట్‌కేసర్: ఘట్‌కేసర్ పట్టణంతో పాటు అవుషాపూర్, అంకుషాపూర్, ఎన్ఎఫ్‌సీనగర్, ఎదులాబాద్, ఘనపూర్, మర్వల్లిగూడ, మాదారం గ్రామాల్లోని పలు ఆలయాల్లో ఉగాది వేడుకల సందర్భంగా ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం వేద పండితులు పంచాంగం పఠించారు.అనంతరం ఉగాది పచ్చడిని పంపిణీ చేశారు.

ఎదులాబాద్‌లోని శ్రీగోదాసమేత రంగనాయక స్వామి ఆలయంలో పంచాంగ శ్రవణం చేస్తున్న వేద పండితులు

శిల్పారామంలో ఉగాది ఉత్సవాలు

కొండాపూర్ : విశ్వావసు "ఉగాది" పర్వదినాన్ని పురస్కరించుకొని మాదాపూర్‌లోని శిల్పారామంలో ఉగాది వసంతోత్సవాలను నిర్వహించారు. సంపాదకులు, జ్యోతిష్కులు, ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య సాగి కమలాకర శర్మ హాజరై పంచాంగ పఠనం చేశారు. శిల్పారామం స్పెషల్ ఆఫీసర్ జీ కిషన్ రావు కమలాకర శర్మను సన్మానించారు. సంస్కృతిక ప్రదర్శనలో భాగంగా అపర్ణ ధూళిపాళ్ల శిష్య బృందం ప్రదర్శించిన కూచిపూడి ప్రదర్శన అలరించింది. ఆరుషి, శ్రీనిక, యామిని, సురభి, అనన్య, నిత్యశ్రీ, శ్రీకృతి ప్రదర్శించి మెప్పించారు.

యువత క్రీడల పట్ల ఆసక్తి చూపాలి

కందుకూరు, మార్చి 30 : యువత క్రీడల పట్ల ఆసక్తి చూపాలని మండలంలోని అగర్‌మియాగూడ మాజీ ఉపసర్పంచ్, బీఆర్ఎస్ నాయకుడు వడ్డేపల్లి రేవంత్‌రెడ్డి అన్నారు. అగర్‌మియాగూడలో నిర్వహిస్తున్న ఏపీఎల్ క్రికెట్ లీగ్ సీజన్-8 ముగింపు సందర్భంగా ఆయన విజేతలకు బహుమతులు అందజేశారు. విన్నర్‌గా నిలిచిన దన్నారం తరుణ్‌రెడ్డి జట్టుకు రూ. 30 వేలతో పాటు ట్రోఫీ అందజేశారు. రన్నర్‌గా నిలిచిన అందె అజయ్ యాదవ్ జట్టుకు రూ.15 వేలతో పాటు ట్రోఫీని లిక్కి జంగా రెడ్డి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. యువకులు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. కార్యక్రమంలో క్రీడలకు సహకరించిన దాతలు గోసుల కొండల్‌రెడ్డి, మున్నా, అందె ప్రవీణ్ యాదవ్, చింతకింది రవీందర్, నీరటి పాండు, ఢిల్లీ దేవేందర్, క్రీడాకారులు ఉన్నారు.

రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య

కాచిగూడ, మార్చి 30: అప్పుల బాధతో తాగుడుకు బానిసైన ఓ వ్యక్తి ఎంఎంటీఎస్ రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన కాచిగూడ రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. హెడ్‌కానిస్టేబుల్ లక్ష్మణాచారి వివరాల ప్రకారం.. లంగర్‌హౌస్ ప్రాంతానికి చెందిన ప్రభాకర్ కుమారుడు భానుచందర్(34) జ్యువెలరీ షాపులో పనిచేస్తాడు. శనివారం అర్ధరాత్రి శివరాంపల్లి-బుద్వేల్ రైల్వే స్టేషన్ల మధ్య ఎంఎంటీఎస్ రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు లక్ష్మణాచారి తెలిపారు.

శుభోదయకాలనీ నూతన అధ్యక్షుడిగా శ్రీకాంత్‌గౌడ్

చంపాపేట, మార్చి 30: చంపాపేట డివిజన్ కర్మ న్‌ఘాట్ శుభోదయ కాలనీ సంక్షేమ సంఘం నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా గ్యారల శ్రీకాంత్‌గౌడ్ ఎన్నిక య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాలనీవాసులు తనను అధ్యక్షుడిగా ఎన్నుకోవడం సంతోషంగా ఉందన్నారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా కాలనీలోని సమస్యలను అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లి సభ్యుల సహకారంతో పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఉపాధ్యక్షులుగా పాముల మల్లేష్, శ్రీధర్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా విశ్వనాథ్‌గౌడ్, కార్యదర్శిగా విజయ రెడ్డి, సహాయ కార్యదర్శిగా పరమేశ్ సాగర్ నియామకమయ్యారు.

ప్లెక్సీ చింపిన వారిపై చర్యలు తీసుకోవాలి

కుత్బుల్లాపూర్ : ఛత్రపతి శివాజీ సేవ అసోసియేషన్ పేరిట వెలిసిన ప్లెక్సీని చింపివేసిన గుర్తు తెలియని వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని అసోసియేషన్ తరపున సురేశ్ ఈర్ల ఆదివారం పేట్ బషీరాబాద్ పీఎస్‌లో ఫిర్యాదు చేశాడు. ఆయన మాట్లాడుతూ.. కొంపల్లి జయభేరిలో ఇటీవల ఛత్రపతి శివాజీ సేవ అసోసియేషన్ పేరిట సేవా కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. ఏర్పాటు చేసిన ప్లెక్సీలను గుర్తు తెలియని వ్యక్తులు మాజీ కౌన్సిలర్ జీవన్ రెడ్డికి సంబంధించిన ఫొటోలను తగలబెట్టడంపై అసోసియేషన్ ప్రతినిధులం ప్రతిఘటిస్తున్నామని, ఈ ఘటనకు పాల్పడిన వ్యక్తులను గుర్తించి చర్యలు తీసుకోవాలని కోరారు.

ఐకమత్యంతోనే అభివృద్ధి సాధ్యం

నూతనంగా నిర్మించిన మండపాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కె.పి వివేకానంద్, మాజీ కార్పొరేటర్, ఆలయ కమిటీ సభ్యులు , బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు

కుత్బుల్లాపూర్ : విశ్వావసు నామ సంవత్సర ఉగాది వేడుకల్లో భాగంగా ఆదివారం 131 – కుత్బుల్లాపూర్ డివిజన్ బాల్‌రెడ్డి నగర్‌లోని శ్రీ మారుతి సాయి ఉమా సంగమేశ్వర ఆలయంలో నిర్మించిన కళ్యాణ మండపాన్ని బీఆర్ఎస్ విప్, ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్, మాజీ కార్పొరేటర్ కె.ఎం.గౌరీశ్ తో కలిసి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఐకమత్యంతో అభివృద్ధి సాధ్యమని భావించి కాలనీవాసులు కల్యాణ మండపనిర్మాణానికి సాయం చేయడం శుభ పరిణామమన్నారు. ఎమ్మెల్యేను ఆలయ కమిటీ సభ్యులు, కాలనీవాసులు సన్మానించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కిషన్ రావు, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేశ్‌యాదవ్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, జగద్గిరిగుట్ట శ్రీ వేంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి, సీనియర్ నాయకులు పప్పిరెడ్డి సురేందర్ రెడ్డి, రమణారెడ్డి, రమేశ్, సత్యనారాయణ, అజయ్, శ్రీనివాస్, శ్రీశైలం యాదవ్, కాలనీ సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు సుధాకర్ రెడ్డి, జేబీ శర్మ, వెంకటేశ్వర రావు, వెంకటయ్య, నారాయణరావు, మోహన్‌రావు, అప్పలనాయుడు, రోహిత్ రెడ్డి, దుర్గారెడ్డి, కృష్ణమూర్తి, భగీరథ రెడ్డి, నమో నారాయణ, కాలనీ వాసులు పాల్గొన్నారు.

ఆదర్శవంతంగా రామాలయం అభివృద్ధి

గరుత్మంతుడు ఆంజనేయస్వామి విగ్రహాల ప్రతిష్ఠాపనకు భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్లు, ఆలయ కమిటీ సభ్యులు

కేపీహెచ్‌బీ కాలనీ, మార్చి 30 : కూకట్‌పల్లిలో 400 ఏండ్ల చరిత్ర కలిగిన రామాలయాన్ని అత్యద్భుతంగా తీర్చిదిద్దడం జరిగిందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఆదివారం ఆలయ ప్రాంగణంలో గరుత్మంతుడు, ఆంజనేయ స్వామి విగ్రహాల ప్రతిష్ఠాపనకు భూమిపూజ చేశారు. ఎమ్మెల్యే కృష్ణారావు, ఆలయ కమిటీ సభ్యులకు రాజేశ్‌కుమార్ రెడ్డి నిర్మాణ పనుల కోసం రూ. లక్ష విరాలాన్ని అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కూకట్‌పల్లి రామాలయంతో పాటు పురాతన చరిత్ర కలిగిన ఆలయాలన్నింటినీ అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. ఆలయ నిర్మాణానికి దాతలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఎమ్మెల్యే కృష్ణారావును ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు జూపల్లి సత్యనారాయణ, మాధవరం రోజాదేవి, పండల సతీశ్‌గౌడ్, మాజీ కార్పొరేటర్లు పగడాల బాబురావు, మాధవరం రంగారావు, ఆలయ కమిటీ చైర్మన్ తులసిరావు, కూకట్‌పల్లి శివాలయం మాజీ చైర్మన్ నాయినేని సూర్యారావు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.